పదిలో ప్రభుత్వ విద్యార్థుల హవా

■ ములుగులో 94.45శాతం, భూపాలపల్లి జిల్లాలో 92.96 శాతం ఉత్తీర్ణత


వెంకటాపూర్ : మండల టాపర్ అక్షితను అభినందిస్తున్న మంత్రి సీతక్క

ములుగు, ఏప్రిల్ 30 (నమస్తే తెలంగాణ)/ భూపాలపల్లి రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. ములుగు జిల్లాకు రాష్ట్ర వ్యాప్తంగా 13వ స్థానం లభించగా భూపాలపల్లి 16వ స్థానం దక్కించుకుంది. ములుగు జిల్లాలో 3,081మంది పరీక్షలు రాయగా 2,910 మంది (94.45 శాతం), జయశంకర్ జిల్లాలో 3,537 మందికి 3,288 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ములుగులో 1,614 బాలురకు 1,494 మంది, 1,467 మంది బాలికలకు 1,416 మంది పాసయ్యారు. బాలురకు 92.57 శాతం ఉత్తీర్ణత రాగా బాలికలకు 96.52 శాతం ఉత్తీర్ణత వచ్చింది. గత సంవత్సరం టెన్త్ ఫలితాల్లో జిల్లాకు 8వ స్థానం వచ్చింది. డీఈవో పాణిని మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు వచ్చేందుకు కష్టపడి పనిచేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విషయ నిపుణులను అభినందించారు. ఏసీజీఈ జయదేవ్ మాట్లాడుతూ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు నిరుత్సాహ పడకుండా సప్లిమెంటరీకి సిద్ధం కావాలని సూచించారు. జయశంకర్ జిల్లాలో 3537 మంది పరీక్షలకు హాజరు కాగా 3,288 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, 245 మంది ఫెయిల్ అయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రాంకుమార్. ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మండల రవీందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 46 మంది విద్యార్థులు జీపీఏ 10 సాధించారని ఇందులో మహాత్మా జ్యోతిరావు పూలే గాంధీనగర్ పాఠశాలలో చదువుకున్న ఎం అభినయ, జీ అక్షయ, పెద్దాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న ఓ సాయిత్య, చిట్యాల కేజీబీవీలో చదువుకున్న కు అంజన జీపీఏ 10, వివిధ ప్రైవేట్ పాఠశాలలో చదువుకున్న 42 మంది విద్యార్థులు కూడా జీపీఏ 10 సాధించారని వారు తెలిపారు.

రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్

రక్తదాతలు.. ప్రాణదాతలు

■ ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగురూరల్, ఏప్రిల్30 : రక్తదానం చేసిన ప్రతి ఒక్కరూ ప్రాణ దాతలుగా నిలుస్తారని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఉద్యోగులు, యువకులు రక్తదానం చేశారు. 174 మందికి కలెక్టర్ రక్తదాతల సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ శాతం పెంచేందుకు వినూత్నంగా డీఆర్‌డీఏ ద్వారా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి సేకరించిన రక్తాన్ని రెడ్ క్రాస్ ద్వారా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు అందించనున్నట్లు చెప్పారు. డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్‌కుమార్ 55వ సారి రక్తదానం చేసినందుకు కలెక్టర్ ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, డీపీఆర్వో ఎండీ రఫీక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గుడుంబా తయారీదారులపై కేసు

ములుగు, ఏప్రిల్ 30 (నమస్తే తెలంగాణ) : ములుగు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో గుడుంబా తయారు చేస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ సుధీర్‌కుమార్ మంగళవారం తెలిపారు. జిల్లా ఎక్సైజ్, ప్రొహిబిషన్ అధికారి ఆదేశాల మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్, డీటీఎఫ్, ఎక్సైజ్ సిబ్బందితో కలిసి తాడ్వాయి మండలం నార్లాపూర్, బయ్యక్కపేట, గోవిందరావుపేట మండలం దుంపిల్లగూడెం, రాంనగర్, పాపయ్యపల్లి, బాలాజీనగర్, సంద్రగూడెం గ్రామాల్లో గుడుంబా స్థావరాలపై దాడులు చేసి 2,200 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు చెప్పారు. 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

భూపాలపల్లి జిల్లాను రద్దు చేసే కుట్ర

■ బిడ్డా రేవంత్.. తీసేస్తే ఉరికించి కొడతాం
■ కేసీఆర్ పాలనలో రాష్ట్రం సురక్షితంగా ఉన్నది
■ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి


జవహర్‌నగర్ కాలనీలో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

కృష్ణకాలనీ/ టేకుమట్ల, ఏప్రిల్ 30 : ఎంతో శ్రమించి సాధించుకున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లాను పార్లమెంట్ ఎన్నికల తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తామంటున్నదని, బిడ్డా రేవంత్ అలా చేస్తే కాంగ్రెసోళ్లను జిల్లాలో తిరుగనివ్వకుండా ఉరికించి కొడుతామని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి సుధీర్‌కుమార్ గెలుపు కోరుతూ భూపాలపల్లి మున్సిపాలిటీ, జంగేడు, టేకుమట్ల మండలం బూర్నపల్లి, వెంకట్రావ్‌పల్లి, రాఘవాపూర్, గర్మిళపల్లి, రామకృష్ణపూర్(వి), ఆశిరెడ్డిపల్లి గ్రామాల్లో ఆయన ముఖ్య కార్యకర్తలతో సమావేశంతో పాటు ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్, మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ నూనె రాజు ఆధ్వర్యంలో 8,27 వార్డులైన జవహర్ నగర్ కాలనీ, 14వ వార్డు కౌన్సిలర్ ధార పూలమ్మ ఆధ్వర్యంలో జంగేడులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటువేసి, సుధీర్ కుమార్ భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో గండ్ర మాట్లాడారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న భూపాలపల్లిని జిల్లా కేంద్రం చేసి నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి, అవాకశాలు కల్పించి, భూముల ధరలకు రేట్లు పెంచితే, చూసి ఓర్వలేని సీఎం రేవంత్‌రెడ్డి భూపాలపల్లి జిల్లాను తీసేసే కుట్ర చేస్తున్నాడన్నారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం సురక్షితంగా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కనపెట్టి, తన హయాంలో జరిగిన అభివృద్ధి పనుల బిల్లులు ఆపి, కాంగ్రెస్‌లో చేరితేనే బిల్లులు చెల్లిస్తామని కాంట్రాక్టర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని ఆరోపించారు.

తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. భూపాలపల్లి జిల్లాపై ప్రత్యేక శ్రద్ధపెట్టి జిల్లాకు 100 పడకల దవాఖాన, మెడికల్ కళాశాల, డిగ్రీ, జూనియర్, ఎంజేపీ, మైనార్టీ పాఠశాలలు, కళాశాలను కట్టించారన్నారు. దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతలను ప్రశ్నించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 540 ఇండ్లు కట్టించి పేదలకు ఇస్తే వారు ఆనందంగా జీవిస్తున్నారన్నారు. మరో 500 ఇండ్లు నిర్మిస్తే పేదలకు ఇవ్వకుండా ఎమ్మెల్యే ఇబ్బందులకు గురిచేస్తున్నాడన్నారు.

టేకుమట్ల మండలం బూర్నపల్లి గ్రామానికి చెందిన రైతు కొండ రమేశ్ ఇటీవల ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోగా ఆయన కుటుంబాన్ని గండ్ర పరామర్శించారు. రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులు, నేతన్న ఆత్మహత్యలు మళ్లీ మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్ద వెళ్లి కేసీఆర్ పాలన, కాంగ్రెస్ పాలనకు మధ్య తేడాను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ బుర్ర రమేశ్, కౌన్సిలర్లు, 8,27 వార్డుల అధ్యక్షులు లక్కం దేవేందర్, కవ్వంపెల్లి శేఖర్, నాయకులు బీబీచారి, మాడ హరీశ్‌రెడ్డి, చిరంజీవి, క్రాంతి, మల్లేశ్, పైండ్ల తిరుపతి, పండ్ల రఘు, టేకుమట్ల ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పోతనవేణి ఐలయ్య, బీఆర్ఎస్ కార్మిక శాఖ అధ్యక్షుడు నేరేళ్ల రామకృష్ణగౌడ్, మండల అధ్యక్షుడు రవి, ఓరంగంటి సధాకర్, పింగిళి వెంకటేశ్వర్‌రెడ్డి, బొడ్డు సదానందం, ఆది రఘు, బందెల నరేశ్, కొండ్ర ఓదెలు, లింగారెడ్డి, నేరేళ్ల శ్రీనివాస్, ఉద్దమారి మహేశ్, మదునయ్య, ఉమేందర్‌రావు, చంద్రయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వాజేడు కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు

■ ఎన్నికల ప్రచార సభకు మండల మాజీ అధ్యక్షుడి దూరం
■ డుమ్మాకొట్టిన ఎమ్మెల్యే 'తెల్లం' వర్గీయులు

మాట్లాడుతున్న భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు

వాజేడు, ఏప్రిల్ 30 : వాజేడు మండల కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు తారాస్థాయి చేరుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. మండల అధ్యక్షుడు బొల్లె డెనార్జున రావు నాయకత్వంలో వర్గాలు లేకుండా అందరు సమష్టిగా పని చేయాలని పొదెం కార్యకర్తలకు సూచించారు. అయితే పార్టీ మండల అధ్యక్షుడి ఎంపిక విషయంలో గుర్రుగా ఉన్న ఎమ్మెల్యే తెల్లం వర్గీయులైన మండల మాజీ అధ్యక్షుడు దాట్ల సీతారామరాజు, డీవీ ప్రసాదరాజు వర్గం నాయకులు హాజరుకాలేదు. గతంలో పొదెం నిర్వహించిన సమావవేశాలకు సైతం వారు డుమ్మాకొట్టారు. ప్రస్తుతం నిర్వహించిన సమావేశానికి పొదెం, తెల్లం వచ్చినా వారు రాకపోవడం చర్చనియాంశమైంది. దీంతో ప్రసాదరాజు వర్గం నేతలు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి ఇక్కడ నాయకత్వ బాధ్యతలపై తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమైనట్లు తెలుస్తున్నది. పొదెం వీరయ్య మండలానికి మూడు సార్లు వచ్చినా తమకు సమాచా రం లేదని, అందుకోసమే తాము సమావేశానికి దూరంగా ఉన్నామని కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు దాట్ల సీతారామరాజు(వాసు), డీవీ ప్రసాదరాజు 'నమస్తే తెలంగాణ'కు తెలిపారు. కాగా, ప్రసాదరాజు వర్గం నేతలతో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ప్రత్యేకంగా డీవీ ప్రసాదరాజు ఇంటికి వెళ్లి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. దీంతో మండలంలో పొదెం, తెల్లం వర్గాలుగా పార్టీ నేతలు విడిపోయినట్లు తెలుస్తోంది. సమావేశంలో డివిజన్ నాయకులు రసూల్, దుర్గాప్రసాద్, రవికుమార్, మండలాధ్యక్షుడు డెనార్జున్‌రావు, నాయకులు పూనెం రాంబాబు, మురహరి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా పారిశుధ్య పనులు నిర్వహించాలి

మహదేవపూర్, ఏప్రిల్ 30 : మండలంలోని అన్ని జీపీల్లో పారిశుధ్య పనులు పక్కాగా నిర్వహించాలని డీఎల్‌పీవో, మండల ప్రత్యేకాధికారి వీరభద్రం ఆదేశించారు. మంగళవారం ఆయన మండలంలోని పెద్దంపేటలో ఆకస్మికంగా పర్యటించారు. గ్రామంలో జీపీ ఆధ్వర్యంలో జరుగుతున్న పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. చెత్తా చెదారాన్ని జీపీ ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డుకు తరలించాలని కార్యదర్శిని ఆదేశించారు. పనుల్లో నిర్లక్ష్యం చేయొద్దని సిబ్బందికి సూచించారు. తాగునీటి వసతిపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఎంపీవో ప్రసాద్, జీపీ కార్యదర్శి సృజన్, సిబ్బంది పాల్గొన్నారు.

ములుగు జిల్లాను రద్దు కానివ్వను

■ మంత్రి సీతక్క

ములుగు, ఏప్రిల్ 30 (నమస్తే తెలంగాణ) : పోరాటాల ద్వారా సాధించుకున్న ములుగు జిల్లాను రద్దు కానివ్వనని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లా అభివృద్ధిలో వెనక్కి పోయేది లేదని, పరిపాలన వైపు అడుగులు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో జిల్లాను మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. జిల్లా సాధన కోసం అన్ని వర్గాలు ఏకమై పోరాటాలు చేసి సాధించుకున్నామని గుర్తుచేశారు. ములుగు జిల్లా రద్దు అవుతుందని ప్రజలను అయోమయానికి గురి చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని కోరారు. గెజిట్ విడుదల కాగానే మల్లంపల్లి మండలంతో పాటు ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ కూడా ఏర్పాటు చేసే బాధ్యత తనదేనని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండడం వల్ల ప్రభుత్వం ఎలాంటి కీలక నిర్ణయాలు తీసుకోలేకపోతున్నదని చెప్పారు. ఎన్నికలు పూర్తయిన వెంటనే జిల్లాకు సంబంధించిన అన్ని సమస్యలు పరిష్కరిస్తానని మంత్రి తెలిపారు.

సీనియర్ సివిల్ జడ్జిగా కన్నయ్యలాల్

ములుగు రూరల్, ఏప్రిల్ 30 : ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జిగా టీకన్నయ్యలాల్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. మంగళవారం ఆయన జిల్లా కేంద్రంలోని కోర్టులో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించి జడ్జికి స్వాగతం పలికారు. న్యాయవాదులు మేకల మహేందర్, స్వామిదాస్, రాజ్‌కుమార్, కోర్టు సిబ్బంది ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

గోవిందరావుపేట, ఏప్రిల్ 30 : పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని గోవిందరావుపేట పీఏసీఎస్ సీఈవో ఉదయ్ అన్నారు. మండలంలోని చల్వాయి గ్రామంలో రైతు వేదిక భవనం వద్ద మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ తేళ్ల హరిప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన అధికారులను స్ఫూర్తిగా తీసుకోవాలి

■ ములుగు ఎస్పీ శబరీశ్

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులతో ఎస్పీ శబరీష్

ములుగురూరల్, ఏప్రిల్ 30 : నాలుగు దశాబ్దాలుగా పోలీస్ శాఖలో విలువైన సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుత అధికారులు పనిచేయాలని ఎస్పీ డాక్టర్ పీ శబరీశ్ అన్నారు. సబ్ ఇన్‌స్పెక్టర్లుగా పనిచేసిన ఎండీ జలీల్, కే సోమయ్య మంగళవారం ఉద్యోగ విరమణ పొందగా కుటుంబ సభ్యుల సమక్షంలో వారిని సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ విరమణ పొందిన అధికారులకు ప్రభుత్వం తరుపున వచ్చే సదుపాయాలు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదనపు ఎస్పీ సదానందం తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్ష కోసం మోడల్ పాఠశాల పరిశీలన

వసతులను తెలుసుకుంటున్న ఆర్డీవో

గణపురం, ఏప్రిల్ 30: జూన్ మాసంలో నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్ష కోసం మౌలిక వసతులున్న కళాశాలలు, పాఠశాలల భవనాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఇందులో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను భూపాలపల్లి ఆర్డీవో మంగీలాల్ సందర్శించారు. పరిసరాలు, గదులు, పాఠశాలలోని వసతుల వివరాలను ప్రిన్సిపాల్ సుమన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. పరీక్ష రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆర్డీవో సలహాలు, సూచనలు ఇచ్చారు.

ప్రమాదవశాత్తు మామిడి తోట దగ్ధం

మామిడి తోటను పరిశీలిస్తున్న హార్టికల్చర్ అధికారి సునీల్

చిట్యాల, ఏప్రిల్ 30 : మండలంలోని తిరుమలాపూర్ గ్రామ శివారు రామచంద్రపూర్ గ్రామానికి చెందిన క్యాతం రాజయ్య మామిడి తోటకు సోమవారం రాత్రి ప్రమాదవశాత్తు మంటలు అంటుకుని పాక్షికంగా దగ్ధమైంది. ఈ ఘటనలో రూ. 3.50 లక్షల నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు తెలిపారు. మంగళవారం హార్టికల్చర్ డివిజనల్ అధికారి సునీల్ మామిడి తోటను పరిశీలించారు. మామిడి కాయలు కోతకు రావడంతో రైతు భారీగా నష్టపోయినట్లు చెప్పారు. నష్టాన్ని అంచనా వేసి ఉన్నతాధికారులతో పాటు, రాష్ట్ర హార్టికల్చర్ బోర్డుకు పంపించనున్నట్లు ఆయన తెలిపారు.

చాంబర్‌పై సిమెంట్ దిమ్మెలను అమర్చుతున్న సిబ్బంది

జెన్‌కో పైప్‌లైన్ చాంబర్‌పై దిమ్మెలు

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

మహదేవపూర్, ఏప్రిల్ 30 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని ప్రధాన రహదారికి పక్కన ప్రమాదకరంగా ఉన్న భూపాలపల్లి జెన్‌కో పైప్‌లైన్ చాంబర్‌పై అధికారులు మంగళవారం దిమ్మెలు ఏర్పాటు చేశారు. ఈ నెల 25న 'ఆదమరిస్తే అంతే సంగతి' శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి జెన్‌కో అధికారులు స్పందించారు. జెన్‌కో ఏఈ అనిల్‌బాబు ఆధ్వర్యంలో క్రేన్ సాయంతో సిమెంట్ దిమ్మెలను చాంబర్‌పై అమర్చారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, POLALA SRUJANA, W/o. POLALA MANORANJAN, R/o. H.No. 1-7-1229, Road No.3, Advocates Colony, Hanamkonda-506001, T.S. Have Changed My Surname to KOTA SRUJANA and solemnly declare.
NTW-00

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899
NT-311845

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

కవిత గెలుపునకు కృషి చేయాలి

■ ములుగు జడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి

మాట్లాడుతున్న జడ్పీచైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

ములుగురూరల్, ఏప్రిల్ 30 : మహబూబాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన బూత్ లెవల్ సమావేశాల్లో ఆమె మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ములుగు జిల్లాతో పాటు మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కవితను పార్లమెంట్‌కు పంపాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎంపీపీ గండ్రకోట శ్రీదేవీ సుధీర్‌యాదవ్, మండల కో ఆర్డినేటర్ పాలెపు శ్రీనివాస్, ఎంపీటీసీలు దేవరనేని స్వామిరావు, లాలు, నూనావత్ మహేశ్‌నాయక్, సీనియర్ నాయకులు పోరిక గోవింద్ నాయక్, ఊర విష్ణుర్దన్‌రెడ్డి, మాసిపెద్ది సత్యనారాయణరావు, రమేశ్‌రెడ్డి, సంపత్, నర్సింహులు, నారాయణ, సంపత్‌రావు, రాజాహుస్సేన్, రామారావు, మల్లయ్య పాల్గొన్నారు.

కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

మల్హార్, ఏప్రిల్ 30 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు వల్లెంకుంట, కొండంపేట, ఇప్పలపల్లి గ్రామాల్లో మంగళవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బుధవారం తాడిచెర్లలో పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆధ్వర్యంలో జరిగే కార్నర్ మీటింగ్‌కు ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ హాజరవుతున్నారని, కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని రాఘవరెడ్డి కోరారు. సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ రామారావు, మాజీ జడ్పీటీసీ శ్రీనివాసరావు, మాజీ మండలాధ్యక్షుడు తాజుద్దీన్, అయూబ్ ఖాన్, మాజీ సర్పంచ్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

రేగొండ, ఏప్రిల్ 30 : బీఆర్ఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు మండలాధ్యక్షుడు అంకం రాజేందర్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండలంలోని కనిపర్తి, నాగుర్లపల్లి, రాయపల్లి, రేపాక, దమ్మన్నపేట గ్రామాల్లో వీధి వీధి తిరగడంతో పాటు ఉపాధి కూలీల వద్దకు వెళ్లి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ఆరు నెలల పాలనలో ప్రజలు రోడ్డున పడ్డారని, ఇప్పటికైనా ప్రజలు ఆ పార్టీ మోసాలను గ్రహించి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలన్నారు. ప్రచారంలో నాయకులు ఇంగె మహేందర్, కొల్గూరి రాజేశ్వర్‌రావు, సామాల పాపిరెడ్డి, గంపల లింగయ్య, మాదాటి కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని గద్దె దించాలి

వెంకటాపురం (నూగూరు), ఏప్రిల్ 30 : పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ప్రజలను కోరారు. మంగళవారం మండలకేంద్రంలో పార్టీ కార్యాలయంలో వారు ప్రచారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య పాల్గొన్నారు. అనంతరం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను పెంచి సామాన్యులపై భారం మోపిందన్నారు. బీజేపి మత రాజకీయాలు చేసింది తప్ప, రాష్ట్రానికి చేసిందేమీలేదని ఆరోపించారు. సమావేశంలో వెంకటాపురం జడ్పీటీసీ పాయం రమణ, పీఏసీఎస్ చైర్మన్ మోహన్‌రావు, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్, నాయకులు నల్లపు దుర్గాప్రసాద్, బాలసాని శ్రీను, మన్నెం సునీల్, చిడెం శివ, బాలసాని వేణు, తోట శ్రీను, ములకలాలయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని ఓడించాలి

ములుగురూరల్, ఏప్రిల్ 30 : ఆటో కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్న కాంగ్రెస్ పార్టీని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సామాజిక కార్మిక న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షుడు కత్తి వెంకన్నగౌడ్ పిలుపునిచ్చారు. ములుగులో ఆటో కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రైవేట్ వాహనాలు, ఆ